గంజాయి పట్టివేత

విశాలాంధ్ర - జి.మాడుగుల: మండల కేంద్రంలో కె.కోడాపల్లి పంచాయతీ నిట్టమామిడి జంక్షన్ వద్ద స్థానిక సీఐ రమేష్, ఎస్సై శ్రీను వాహనాలు తనిఖీ చేస్తుండగా అన్నవరం నుండి పాడేరు వైపు వెళ్తున్న వాహనంలో ఒక మహిళ ఐదు లీటర్ల సారాతో పట్టుబడింది. ఈ సందర్భంగా స్థానిక సీఐ మాట్లాడుతూ సిరగం ఈశ్వరమ్మను నిట్టమామిడి జంక్షన్ వద్ద అదుపులో తీసుకుని ఆమె వద్ద నుండి ఐదు లీటర్లు సారాని పట్టుకోవడం జరిగిందని తెలిపారు.

గాజువాక జోన్‌లో రికార్డు స్థాయిలో ఆస్తిపన్ను వసూళ్లు

విశాలాంధ్ర - గాజువాక: జీవీఎంసీ పరిధిలో గల జోన్ 6 గాజువాకలో జీవీఎంసీ రెవెన్యూ విభాగం అధికారులు ఆస్తిపన్ను వసూళ్లలో కీలక పాత్ర పోషిస్తూ అధిక ఆదాయాన్ని సంస్థకు తెచ్చి పెడుతున్నారు. పన్ను వసూళ్లు రెవిన్యూ విభాగం వారిచే గురువారం ఒక్కరోజే డిసెంబర్ 28వ తేదీన 3,62,77,937 రూపాయలు స్టీల్ ప్లాంట్ ద్వారా 3,41,47,156, రామచంద్ర హెటల్స్ 7,40,000, మూర్తి బిల్డర్స్ 3,69,000, ఎస్.సత్యనారాయణమూర్తి 4,43,000 తదితరులు ద్వారా రికార్డు స్థాయిలో వసూలు చేయడం అయింది. ఈ సందర్భంగా వసూలు చేసిన చెక్కులను జోనల్ కమిషనర్ వి సింహాచలంకు అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రామనారాయణ, ఆర్వోలు ఎం.శ్రీకాంత్, కే.శివ, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ రెడ్డి మోహన్‌లు పాల్గొన్నారు.

నాటుసారా నిర్మూలనకు సహకరించాలి

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండల పరిధిలో గల 23 పంచాయతీల సర్పంచ్‌లతో జి.మాడుగుల సర్కిల్ సీఐ రమేష్ సమీక్ష నిర్వహించారు. అందరి సహకారంతోనే గంజాయి, నాటు సారా నిర్మూలన సాధ్యమని అన్నారు. మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్లో మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచ్‌లతో గురువారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో అన్ని పంచాయతీల గ్రామాల్లో చట్టవ్య తిరేకమైన నాటుసారా, గంజాయి సాగు,రవాణాతో పాటు ఇతర అసాం ఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి మహిళా పోలీసుల ద్వారా తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కె.రవీంద్ర, మం డలంలో గల పంచాయతీల సర్పంచ్‌లు, సూపర్ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - భీమిలి: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేపడుతున్న సమ్మెలో భాగంగా తగరపువలస సీఐటీయూ ఆఫీసు నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా ర్యాలీ చేసి అంబేద్కర్ కూడలిలో మానవహారం చేశారు. జీవీఎంసీ కార్మికుల గౌరవాధ్యక్షులు ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. కనీస వేతనం సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం 26వేలు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వారసత్వ ఉద్యోగాలు, కార్మికుల పిల్లలకి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సురేష్, సన్నీ, శ్రీను, వెంకట్, సీఐటీయూ నాయకులు రవ్వ నర్సింగరావు పాల్గొన్నారు.

వెండిమయం కానున్న వాకిళ్ళు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి ఆలయానికి పాలకమండలి సభ్యురాలు వంకాయిల సాయి నిర్మల దంపతులు 55 కేజీలతో వెండి తాపడం విరాళంగా అందజేసేందుకు ముందుకు వచ్చారు. స్వామివారి సన్నిధిలో సింహాద్రి నాథుని భోగ మండపం వాకిలి (ద్వారం), ఆండాళ్ సన్నిధి వాకిలి(ద్వారం), కప్ప స్తంభం ప్రక్కన ఉన్న సింహవల్లి తాయార్ వాకిలి(ద్వారం), 55 కేజీల వెండి తాపడం వేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని అధికారులు, వైదిక వర్గాలు అంటున్నాయి.

రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

విశాలాంధ్ర - అనంతగిరి: హుకుంపేట మండలం భూర్జ పంచాయతీ చొంటరిపాడు, సల్తంగి, సుల్లివకన్ గ్రామాల మీదుగా అనంతగిరి మండలం వాలసి పంచాయతీ వాలసిలో 4 కిల్లోమీటర్ల లింకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని జెడ్పీటీసీ దీసరి గంగరాజు డిమాండ్ చేశారు. వాలసి నుండి 4 కిల్లోమీటర్ల నిటారుగా ఉన్న ఘాట్ మీదుగా రాకపోకలకు గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్డు సౌకర్యం కల్పించాలని ఈ విషయమై కలెక్టర్ సుమిత్‌కుమార్, పీఓ అభిషేక్‌ల దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగువశోభ మాజీ సర్పంచ్ పాంగి రవీంద్ర, గిరిజన సంఘం నాయకుడు నరాజీ సురేష్ బాబు తదితరులు ఉన్నారు.

ఘనంగా ధనిశెట్టి బాబూరావు పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: వైసీసీ పాయకరావుపేట మండల మాజీ అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు పుట్టినరోజు వేడుకలు ఆయన స్వగృహంలో ఘనంగా జరుపుకున్నారు. పలువురు వైసీసీ నాయకులు మధ్య కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. పలువురు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ (మాల) కార్పొరేషన్ చైర్మన్ పెదపాటి అమ్మాజి, జెడ్పీటీసీ లంకా సూర్యనారాయణ, కోఆప్షన్ సభ్యులు కాదా రామకృష్ణ, ఇసరపు తాతారావు, గారా ప్రసాద్, జగతా శ్రీను, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపిల్లి శ్రీను, దోమాడ సుందరం, నీలాపు చిరంజీవిరెడ్డి, గుజ్జు గోవిందరెడ్డి, గోసల రమణ, కేశనకుర్తి సత్తిబాబు, కొంకిపూడి రామ కృష్ణ, అనిశెట్టి వెంకట సూరి తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీపై అవగాహన

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, చైల్డ్ ఫండ్ ఇండియా వర్కర్స్ స్కీమ్ ఆధ్వర్యంలో మండలంలోని పీఎల్ పురం గ్రామంలో అడ్వకేసి సమావేశం నిర్వహించారు. సంస్థ డిఆర్‌పి ఎస్.గోవిందరావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ హెచ్ఐవి గురించి తెలుసుకొని, పరీక్షలు చేయించుకోవాలన్నారు. హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపకుండా, వారికి సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడాల సోమన్నదొర, పంచాయతీ కార్యదర్శి బిఎబిఎల్ మూర్తి, లింక్ వర్కర్ సూపర్‌వైజర్ డి.రమణ, జి.నరసింగరావు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

గీతంలో డెన్మార్క్ నిపుణుడి ప్రసంగం

విశాలాంధ్ర - మధురవాడ: డెన్మార్క్‌లోని ప్రసిద్ధ కోపెన్‌హెగెన్ బిజినెస్ స్కూల్‌కు చెందిన సెంటర్ ఫర్ బిజినెస్ డేటా ఎనలిటిక్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎమ్.రాఘవ గురువారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీప్ లెర్నింగ్ మెథడ్స్‌పై ఆయన ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులను వివరించారు. అనంతరం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. గీతం విశ్వవిద్యాలయం విద్యార్థులకు మేథో సహకారాన్ని అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాజి డీన్ ప్రొఫెసర్ విజయశేఖర్, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఆర్.శిరీష, ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు.

హెటిరో ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలో నక్కపల్లి హెటిరో పరిశ్రమల చైర్మన్ బండి పార్థసారధి రెడ్డి ఆదేశాల మేరకు వేంపాడు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ మేరకు 2022-23 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందిన 21 మంది విద్యార్థులకు చెక్కును పురస్కారాన్ని అందజేసారు. ఈ సందర్భంగా హెటిరో ప్రతినిధులు కుల్లయ్యరెడ్డి, సుబ్బారెడ్డి మాట్లాడుతూ నక్కపల్లి హెటిరో పరిశ్రమ చుట్టు ప్రక్కల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలలో మంచి మార్కులు వచ్చే విధంగా స్టడీ మెటిరీయల్ అందిచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అయినంపూడి మణిరాజు, డిప్యూటీ డీఈవో అప్పారావు, ఎంఇవో నరేష్, హెచ్ఎం వి.నూకరాజు, హెట్రో ప్రతినిధులు పంకజాక్షి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పాడేరులో స్పందన

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: జగనన్నకు చెబుదాం స్పందన ప్రత్యేక కార్యక్రమం పాడేరు ఐటీడీఏ సమావేశ మందిరంలో శుక్రవారం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

గత వారం అనివార్య కారణాల వల్ల స్పందన రద్దయిన విషయం విధితమే. స్పందన కార్యక్రమానికి జిల్లా అధికారు లందరూ ఉదయం 10.00 గంటలకు హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.

సత్సంకల్పంతో అడుగులేద్దాం... అభివృద్ధి లక్ష్యాలను చేరుకుందాం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజన్, ఆలోచనలకు అనుగుణంగా ప్రతి పౌరుడూ, అధికారీ, ప్రజా ప్రతినిధి, స్వచ్ఛంద సేవకులు వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగస్వామ్యం కావాలని అభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రను విశాఖ వేదికగా గురువారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏయూ కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన ప్రత్యేక సభలో ఆయన మాట్లాడారు. 2047 నాటికి భారత దేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన తప్పక నిలుస్తుందన్నారు. ఆయుష్మాన్ భారత్ యోజన, పీఎం ఆవాస్ యోజన, పీఎం పోషణ్ అభియాన్, దీనదయాల్ అంత్యోదయ యోజన, పీఎం ఉజ్వల్ యోజన, పీఎం గరీబ్ కల్యాణ్ యోజన, పీఎం భారతీయ జన్ ఔషధి పరియోజన తదితర పథకాల ద్వారా ప్రజలకు సంక్షేమ, ఆర్థిక ఫలాలు అందాయని తన ప్రసంగంలో భాగంగా రాష్ట్ర గవర్నర్ గుర్తు చేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, కేంద్ర ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సాల్మన్ ఆరోక్య రాజ్, మేయర్ గొలగాని హరివెంకట కుమారి, జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్, ఏయూ ఇన్‌ఛార్జి వీసీ ప్రొ.కె.సమత, స్థానిక కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ప్లైవుడ్ కళాశీల కూలీ రేట్లు పెంచాలని ధర్నా

విశాలాంధ్ర - విశాఖ : శంకరమఠం రోడ్‌లో ఉన్న ప్లై వుడ్ షాపుల వద్ద లోడింగ్, అన్ లోడింగ్ పనులు చేస్తున్న కళాశీలకు ఎగుమతి, దిగుమతి కూలీ రేట్లు పెంచుతూ వెంటనే అగ్రిమెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ, సీఐటీయూ కార్మిక సంఘాల కళాశీలు ఐక్యంగా వివిధ షాపుల వద్ద గురువారం ధర్నా చేశారు. ఈ ధర్నాలో ఏఐటీయూసీ, సీఐటీయూ ముఠా కార్మిక సంఘ నాయకులు ఎం.మన్మధరావు, ఎం.సుబ్బారావు ప్రసంగిస్తూ గత 2 సంవత్సరాల నుండి ప్లై వుడ్ కళాసీల కూలీ రేట్లు పెంచకుండా యజమానులు మొండిగా వ్యవహరిస్తూ కార్మికుల కడుపు కొడుతున్నారని విమర్శించారు. కళాశీల శ్రమను యజమానులు దోచుకుని కోట్లు గడిస్తున్నారని, కళాశీలకు మాత్రం కూలీ రేట్లు పెంచేందుకు నిరాకరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ఎగుమతి, దిగుమతి రేట్లు పెంచుతూ అగ్రిమెంట్ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రానున్న కాలంలో కళాసీలు పనులు బంద్ చేయడానికి కూడా వెనకాడబోరని హెచ్చరించారు.

ఏఐటీయూసీ చొరవతో కార్మికులకు రెండు నెలల జీతాలు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: మండలంలో కొత్తూరు పంచాయతీ కార్మికులకు నాలుగు నెలల జీతాలు బకాయి ఉండగా గురువారం పంచాయతీ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ వై.ఎన్.భద్రం ఆధ్వర్యంలో జరిగిన ధర్నాతో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పంచాయతీ కార్మికులకు వెంటనే రెండు నెలల జీతాలు అందజేయడానికి అంగీకరించారు. మిగతా రెండు నెలల జీతాలు జనవరి నెలలో చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ ధర్నాలో కలిగొట్ల నాయుడు, చెవేటి నేస్తాలు, పొట్లూరు గణేష్, కారు సత్తిబాబు, తోట నాగేశ్వరరావు, పెదపూడి నూకరాజు, జయ, మంగ, లక్ష్మీ, రమణమ్మ, నూకాలమ్మ తదితరులు పాల్గొన్నారు. సింగరేణి బొగ్గు గనుల కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికలలో ఏఐటీయూసీ విజయకేతనం పట్ల ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా కన్వీనర్ వైఎన్.భద్రం, రాష్ట్ర సమితి సభ్యులు గనిశెట్టి ఏసుదాసు, కోరుబిల్లి శంకర్రావు, మత్తుర్తి సూరిబాబు హర్షం వ్యక్తం చేశారు.

నూతన తహశీల్దార్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - హుకుంపేట: ఎన్నో ఏళ్ల రెవెన్యూ సిబ్బంది కష్టాలకు నేడు నూతన తహశీల్దార్ కార్యాక్రమం ప్రారంభంతో తెరపడింది. పూర్తి స్థాయిలో శిథిలావస్థలో ప్రస్తుత తహశీల్దార్ కార్యాలయం చేరటంతో రెవెన్యూ అధికారులు నూతన భవనం కావాలని అనేక సార్లు ఉన్నత అధికారులకు తెలిపారు. గత రెండేళ్ళ క్రితం నిర్మించిన నూతన భవనంకు 90 లక్షలు మంజూరు చేసినప్పటికీ నిధులు సరిపోకపోవటంతో మధ్యలోనే నిలిచిపోయింది. దీంతో పలు దిన పత్రికల్లో కథనాలు రాయడంతో అలాగే స్థానిక తహశీల్దార్ రాజ్య లక్ష్మి ఉన్నతాధికారులకు, జిల్లా కలెక్టర్‌కు తెలపటంతో అధికారులు స్పందించి కలెక్టర్, ఐటీడీఏ నిధులు నుంచి రూ.25 లక్షలు అదనపు నిధులు విడుదల చేసి భవనం పూర్తి చేయించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో అభిషేక్, సబ్ కలెక్టర్ ధాత్రిరెడ్డి, ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ, ఎమ్మెల్సీ రఘువర్మ, డిడి కొండలరావు, తహశీల్దార్ రాజలక్ష్మి ఎంపీడీవో వెంకటరావు, పంచాయతీరాజ్ ఏఈ ఎస్.సంజీవ రావు, ఐసిడిఎస్ సీడీపీఓ బాలచంద్ర మణిదేవి, ఎంఈఓలు చెల్లయ్య ఈశ్వరరావులు, స్థానిక వైసిపి నాయకులు, రెవెన్యూ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

టీడీపీని గెలిపించుకోవాలి

విశాలాంధ్ర - వి.మాడుగుల: రాష్ట్ర భవిష్యత్ బాగుండాలంటే టీడీపీని గెలిపించుకోవాలని మాడుగుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పివిజి.కుమార్ అన్నారు. మాడుగులలోని బూత్ నెంబరు 28లో గురువారం బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ మేనిఫెస్టోను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. వైసీపీ పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కోన నాగేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

విశాలాంధ్ర - కె.కోటపాడు: ప్రతి ఒక్కరూ ఆర్థికంగా బలోపేతం అయ్యేం దుకు బ్యాంకుల ద్వారా అనేక పథకాలు ప్రజల ముంగిట తీసుకు వస్తున్నట్లు ఆర్‌బీఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఆర్కే హనుమకుమారి తెలిపారు. గురువారం చౌడువాడ శివారు పాచిలవానిపాలెం గ్రామంలో ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఏర్పాటు చేసిన వికసిత్ భారత్‌లో భాగంగా ఆర్థిక అక్షరాస్యతా కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పొదుపు అలవాటు చేసుకోవాలన్నారు.

బ్యాంకులు అనేక ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు అందజేస్తున్నాయని, అందరూ పొదుపు ఖాతాలు ప్రారంభించాలన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న ప్రధానమంత్రి జీవన సురక్ష, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకాలు వినియోగించుకోవాలన్నారు. ఏపీజీవీబీ మేనేజర్ శ్రవణ్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు కే.సత్యనారా యణ, టి.ఆనంద్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు రొంగలి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ స్థాయి పోటీలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి

విశాలాంధ్ర - అరకులోయ: ఆంధ్ర యూనివర్సిటీలో నిర్వహించిన అథ్లెటిక్స్ లాంగ్ జంప్ పోటీల్లో అరకులోయ మండలంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి టి.గోపాలకృష్ణ ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.భరత్ కుమార్ నాయక్ తెలిపారు. ఈనెల 29 నుంచి జనవరి 2024, 1వ తేదీల్లో తమిళనాడు ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీలో సౌత్ జోన్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. గెలుపొందిన క్రీడాకారుడ్ని కళాశాల స్పోర్ట్స్ ఇన్చార్జి వి.నాగబాబు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఎస్.అప్పారావు, ఎన్ఎస్ఎస్ పీఓలు వై.విజయలక్ష్మి అభినందించారు.

పలువురు జనసేనలో చేరిక

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం లోడగలవానిపాలెం గ్రామపంచాయతీ కోయ్యి నాని, అల్తి రాజు ఆధ్వర్యంలో బాలగోపాలుడు లారీ ఓనర్ లోడగల సురేష్ కుమార్, రేవతి దంపతులతో పాటు సుమారు 10 మంది నాయకులు భీమిలి జనసేన పార్టీ కార్యాలయంలో ఇన్చార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల ఆధ్వర్యంలో జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరినట్టు తెలిపారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు శేఖరి శ్రీను బాబు, మండల అధ్యక్షులు తమ్మిన అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి మూర్తి, వైస్ ప్రెసిడెంట్ బాలు, మండల కమిటీ నర్సింగరావు, నమ్మి శ్రీను, సూర్య, గొలగాని సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీల ఆధ్వర్యంలో గ్రామసభ

విశాలాంధ్ర - పద్మనాభం: గత 50 ఏళ్లుగా సేవలందిస్తున్న ఆర్ఎంపీలకు చట్ట పరమైన భద్రత కల్పించాలని, ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని ఆర్ఎంపి వైద్యుల రాష్ట్ర ఫెడరేషన్ సలహాదారులు డాక్టర్ ఎన్.ఎల్.రావు, ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జంగం జోషిలు డిమాండ్ చేశారు. గురువారం ఆర్ఎంపీ అధ్యక్షుడు రాలి అప్పారావు ఆధ్వర్యంలో మండలం కృష్ణాపురం గ్రామంలో జరిగిన గ్రామసభలో వారు మాట్లాడారు. 2008లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం 429 జీవో ఇచ్చినా అది పరిపూర్ణంగా అమలు జరగలేదని అన్నారు. కార్యక్రమంలో డా.ఎన్ఎల్ రావు, క్రైస్తవ సంఘ నాయకుడు జాన్ విక్టర్, గ్రామ పెద్ద లక్ష్మణ రావు, జోనల్ కార్యదర్శి ఎస్..సుగినేశ్వరి, గౌరవ అధ్యక్షులు మమ్ములు తిరుపతిరావు, ఉపాధ్యక్షులు అల్లాడ త్రినాథరావు, స్థానిక ఆర్ఎంపీ వైద్యులు ప్రసాద్, మీసాల వెంకటరమణ, కెఎస్ నాయుడు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

డీఆర్‌డీఏ అక్రమాలపై విచారణ జరపాలి

విశాలాంధ్ర - గొలుగొండ: అనకాపల్లి డీఆర్‌డీఏలో డ్వాక్రా రుణాల్లో జరిగిన అవకతవకలపై విజయవాడ సెర్ప్ సీఈఓకి ఫిర్యాదు చేయడం జరిగిందని రాష్ట్ర కార్యదర్శి జక్కు నరసింహమూర్తి తెలిపారు. ఇప్పటికే ఈ అవకతవకలపై అనకాపల్లి డీఆర్‌డీఏ పీడీ శశి దేవి నాలుగు బృందాలతో విచారణ జరిపిస్తున్నామని తెలిపారని అన్నారు. అయితే డ్వాక్రా రుణాల్లో బినామీల పేరుతో ఏడు కోట్ల రూపాయలు అక్రమాలు గుర్తించారని పేర్కొన్నారు. దీనిపై మరింత లోతుగా విచారణ జరిపిస్తే మరికొన్ని కోట్ల రూపాయలు అక్రమాలు వెలుగులోకి వస్తాయని అన్నారు.

జనవరి 22న ఓటర్ల జాబితా ప్రచురణ

కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జనవరి 22వన జిల్లా ఓటర్ల జాబితా ప్రచురణ జరుగుతుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి తెలిపారు. బుధవారం రాత్రి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటివరకు అందిన క్లైములు, అభ్యంతరాలు పూర్తిగా పరిష్కరించడం జరిగిందన్నారు. ఇంకా ఏమైనా అభ్యం తరాలు, నమోదులు ఉన్నట్లయితే జనవరి 12వ తేదీలోగా సమర్పించాలన్నారు. వాటిని 17వ తేదీలోగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం జిల్లాలోని 1529 పోలింగ్ కేంద్రాలలో 12 లక్షల 57 వేల 707 మంది ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. వారిలో 6 లక్షల 13 వేల 144 మంది పురుషులు, 6 లక్షల 44 వేల 516 మంది స్త్రీలు ఉన్నారని 47 మంది ఇతరులు ఉన్నట్లు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు లక్ష్మీదేవి ఎస్ఏ తులసీరామ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పి.సోమేశ్వరరావు (బిజెపి), పి.రామకృష్ణ (వైసిపి), ఎస్.వి.వి రామచంద్రరావు(బీఎస్పీ) తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు, అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర - పరవాడ: మండలంలో పలు చోట్ల జరుగుతున్న ఆక్రమణలు, అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ పైల సన్యాసిరాజు అధికారులను కోరారు. ఈ మేరకు ఆయన తహశీల్దారు పి.కనకరావును కలిసి వినతిపత్రం అందజేసారు. కొన్నాళ్లుగా అక్రమ గ్రావెల్ తవ్వకాలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు, అనధికార లే అవుట్లపై పలు పత్రికల్లో వార్తలు వస్తున్నా యన్నారు. పెదముషిడివాడ రెవెన్యూలో సర్వే నెంబర్ 365, 367, 407, 409 ప్రభుత్వ భూముల్లోను, సర్వే నెంబర్ 393 బచ్చల చెరువులోను అనధికార గ్రావెల్ తవ్వకాలు జరిగినట్లు వినతి పత్రంలో పొందుపరిచారు. అలాగే గెడ్డవాగులు, బంజరు భూముల్లో ఫ్లాట్లు వేసి అమ్మేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. 388 సర్వే నెంబర్‌లోని గెడ్డను జిరాతీ సర్వేనెంబర్ 387 పేరుతో అమ్మినట్లు గుర్తించామన్నారు. ఈ రెవెన్యూలోని 14, 57/1,114, 310/5 సర్వే నెంబర్లకు చెందిన లేఅవుట్లలో కూడా కొంత ప్రభుత్వ స్థలం కలిసినట్లు తెలిసిందన్నారు. 378/3 సర్వే నెంబర్‌లోని కొంత ప్రభుత్వ స్థలంలో బ్రిక్ కంపెనీ నడుపుతుండగా, 407 సర్వే నెంబర్ గల కొండ ప్రాంతంలో గ్రావెల్ తరలించి ఆ స్థలాన్ని చదును చేసి అమ్మకాలు చేస్తున్నారని తహశీల్దారుకు వివరించారు. అలాగే 347, 378 స్థలాల్లో ఆక్రమ నిర్మాణాలు జరిగాయన్నారు. దీంతో పాటు పంచాయతీలో జరిగే అనధికార లే అవుట్లపై కూడా దృష్టి సారించాలని కోరారు. ఈ రెవెన్యూలో జరిగే అక్రమాలపై వరుస కథనాలు, ఫిర్యాదులు వస్తున్నప్పటికీ వీఆర్వోలు గాని, ఆర్ఐలు గాని ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఆయా శాఖాధికారులను అందులో భాగస్వాములగా భావించి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని వినతి పత్రంలో పేర్కొన్నారు. అలాగే పరవాడ, ఈ.భోనంగి, దేశపాత్రునిపాలెం ప్రాంతాల్లో కూడా అక్రమ మైనింగ్ జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. వాటిపైనా చర్యలు తీసుకోవాలని జడ్పీటీసీ కోరారు.

ఉపయోగం లేని పథకాలతో ప్రజాధనం వృథా

విశాలాంధ్ర - చింతపల్లి: వైసీపీ ప్రభుత్వానికి ప్రజాధనం వృథా చేయడం తప్ప ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సాగిన కృష్ణపడాల్ అన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు లకే వెంకటరమణ ఆధ్వర్యంలో ఆదివాసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంతల గోపీనాథ్, ఎస్టీ సెల్ అల్లూరి జిల్లా అధ్యక్షుడు సూరిబాబులతో కలసి ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వానికి ప్రజాధనం వృథా చేయడంపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలను పరిష్కరించడంపై లేదన్నారు. గడచిన 17 రోజులుగా అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తుంటే ఈ ప్రభుత్వానికి కనీసం చలనం లేదన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చింతపల్లి పర్యటనకు వచ్చినప్పుడు అంగన్వాడీల సమస్యలపై స్పందిస్తారని, మన్య ప్రాంతానికి వరాల జల్లు కురిపిస్తారని ఆశించిన మన్య ప్రాంత ప్రజల ఆశలపై నీళ్ల చల్లారన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికలలో పాడేరు నియోజకవర్గంలో వైసీపీని ఇంటికి పంపి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ఆడుదాం ఆంధ్రాను నిర్వహిస్తున్నట్టు 87వ వార్డు ఇన్‌చార్జి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోమటి శ్రీనివాసరావు అన్నారు. 87వ వార్డు పరిధిలోని వడ్లపూడి, ఎరుకల స్ట్రీట్, గణేష్ నగర్ సచివాలయంలోని ఆడుదాం ఆంధ్రాను నిర్వహించారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి, వారిని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేయటమే ఆడుదాం-ఆంధ్ర కార్యక్రమం లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో గాజువాక క్లస్టర్-4 అధ్యక్షులు బొద్ద గోవింద్, జేసీఎస్ క్లస్టర్-4 ఇన్‌చార్జ్ వాడపల్లి రామచంద్ర రాజు, కోమటి రమాదేవి, జెర్రిపోతుల ఈశ్వరావు, బుగిడి రామలక్ష్మి, కణితి ప్రసాద్, బొద్దు సుమంత్, కాండ్రేగుల మనోహర్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జికోర్టు వారి కోర్టులో
I.P. 10/2012

బిట్వీన్
బూరాడ రాము .....పిటీషనరు
అండ్
కనకమ్మ వగైరాలు .... రెస్పాడెంట్లు

ఆర్.4
మంగ భర్త నాట్‌నో వయస్సు 35 సం॥లు, డోర్ నెం. 40-51-8/1, తాటిచెట్లపాలెం, కైలాసపురం రోడ్డు, విశాఖపట్నం, విశాఖపట్నం జిల్లా-530024, సెల్ నెం. 8523063630

ఆర్.7
వర్మ తండ్రి నాట్‌నో, వయస్సు 46 సం॥లు, సాగర్ నగర్, విశాఖపట్నం, విశాఖపట్నం జిల్లా-530024 సెల్ నెం.9347419718

పైన పేర్కొనబడిన పిటీషనర్, పై కోర్టు వారి దివాల కోరు వాజ్యం నెం. 10/2022 పైన పేర్కొనబడిన రెస్పాడెంట్లు పైన దాఖలా చేయగా తేది. 05-01-2024 న వాయిదా వేసి ఉన్నారు. ఎట్టి ఆక్షేపణలు ఉన్న యెడల తేది. 05-01-2024 ఉదయం 10.30 గం॥లకు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని పైకోర్టులో హాజరై తమ యొక్క ఆక్షేపణలు తెలియ చేసుకోవలసినదిగా ఇందు మూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియచేయడమైనది.
పై కోర్టు వారి ఆదేశాను సారము ఈ ప్రకటన జారి చేయడమైనది

పి.మణికేశ్వర సాయి
ఎ.వేణు గోపాలనాయుడు
పిటిషనర్ తరుపు న్యాయవాదులు, బొబ్బిలి

దివ్యాంగుల పోస్టులు తక్షణమే భర్తీ చేయాలి

విశాలాంధ్ర - కోటవురట్ల: ప్రభుత్వ సంస్థల్లో ఖాళీగా ఉన్న దివ్యాంగుల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని మండల దివ్యాంగుల సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మేము సైతం వికలాంగుల మండల సమైక్య సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం దివ్యంగుల కొరకు ప్రత్యేక పథకాల ప్రవేశపెట్టి ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం ప్రవేట్ సెక్టార్‌లో ఉన్న ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నిత్యవసర ధరలు పెరుగుతున్నందున దివ్యాంగులకు ఇస్తున్న పింఛన్ 7000 రూ.కు పెంచాలని, మండలంలో దివ్యాంగుల సమావేశాలకు స్థలం కేటాయించి సామాజిక భవనాన్ని మంజూరు చేయాలని, ప్రత్యేకంగా రేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతి పత్రాన్ని ఇన్చార్జి ఎంపీడీవో చంద్రశేఖర్‌కి అందజేశారు. ఎంపీడీవో చంద్రశేఖర్, కోటవురట్ల గ్రామ సర్పంచ్ అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, జయహో రాష్ట్ర కార్యదర్శి మైలపల్లి త్రిమూర్తులు చేతుల మీదుగా దివ్యాంగులకు చీరలు, దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం అధ్యక్షులు గంగు నాయుడు, కార్యదర్శి కుమార్, వెంకట్, వరలక్ష్మి, శ్రీను పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.

బోసిపోయిన బీసీ హాస్టల్

అధికారుల నిర్లక్ష్యమా? విద్యార్థులకు శాపమా?

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: నాడు నేడు పనుల్లో భాగంగా ప్రభుత్వం పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నప్పటికీ....మండలంలోని విఆర్ పురం బీసీ కాలనీలో ఉన్నటువంటి బీసీ హాస్టల్ విద్యార్థులతో కళకళలాడవలసిన హాస్టల్ సంవత్సర కాలంగా విద్యార్థులు లేక వెలవెలబోతుందని బిజెపి ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవివి ప్రసాద్, మండల అధ్యక్షుడు రాంబాబు పేర్కొన్నారు. గురువారం బిజెపి మండల నాయకులు బృందం బిసి హాస్టల్‌ను సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సర కాలంగా బీసీ హాస్టల్ వార్డెన్ గైర్హాజరుగా ఉంటున్నాడని నెలకు ఒకసారి వస్తు జీతాలు మెనూ బిల్లులు చేసుకుంటూ వెళుతుంటాడని తెలిసిందని వారన్నారు. హాస్టల్ సక్రమంగా నడవకుండా పై అధికారులు జీతాలు మెనూ బిల్లులు ఎలా చేస్తున్నారని, అధికారుల నిర్లక్ష్యమా? విద్యార్థులకు శాపమా ?అని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కిషాన్ మోర్చా అధ్యక్షుడు నోముల సత్యనారాయణ, బిజెపి జిల్లా కన్వీనర్ సాదే రమేష్, జయరాం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - పెందుర్తి: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం పరుచుకోవాలని బిజెపి పెందుర్తి నియోజకవర్గం ఇన్చార్జి గొర్లె రామునాయుడు ప్రజలకు సూచించారు. జీవీఎంసీ 97వ వార్డు చిన్నముసిడివాడ అంబేద్కర్ కాలనీలో గురువారం నిర్వహించిన వికసిత భారత్ సంకల్పయాత్రలో రామునాయుడు ముఖ్య అతిథిగా

పాల్గొని పీఎం ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్, ఉజ్వల గ్యాస్ యోజన, పీఎం విశ్వకర్మ యోజన, పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఆహార భద్రత, ఆవాసం, ఆరోగ్యం తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులు కేంద్ర పథకాల కోసం దరఖాస్తు చేసుకోగా, ఆయుష్మాన్ భారత్ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. జోనల్ కమిషనర్ ఎంఎం నాయుడు, ఏపీడీ శ్రీరామ్, మెడికల్ సిబ్బంది, బ్యాంక్ సిబ్బంది, ఇతర అధికారులు సచివాలయ సిబ్బంది, హెల్త్ వర్కర్లు, ఆర్పీలు, డ్వాక్రా సంఘాల మహిళలు, భారీ ఎత్తున పాల్గొని డిజిటల్ స్క్రీన్ పై కేంద్రం పథకాలను వీక్షించారు. బిజెపి జిల్లా సెక్రెటరీ నాదెళ్ల జ్యోతి, ఓ బి సి మోర్చా అధ్యక్షులు కంచిపాటి వెంకట సన్యాసిరావు , పెందుర్తి రూరల్ అధ్యక్షులు కాళ్ల జగన్మోహన్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

దుప్పట్లు, మాస్కులు పంపిణీ

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: అల్లూరి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు మండలానికి చెందిన లక్ష్మీపురం పంచాయతీ పరిధిలో గల దొరగూడ, బుడవనస తదితర గ్రామాలలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సేవ భావంతో ప్రతి ఇంట ఒక దుప్పటి, దోమతెర హైజనిక్ కిట్ వాష్ బుల్ మాస్క్ ఉచితంగా



పంపిణీ చేశారు. అనంతరం స్థానిక శారద నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో విద్యానభ్యాసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మన్నికైన వాష్ బుల్ మాస్క్‌లు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కో ఆర్డినేటర్ వెంగడ లోహితను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా లో రెడ్ క్రాస్ అధ్యక్షులైన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మారుమూల ప్రాంతాల్లో సమస్యలు గుర్తించి అభివృధికి నోచుకోన్న గ్రామలో పర్యటించి సొసైటీ ద్వారా అభివృద్ధి బాటలో ముందుకు నడిపే కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ కొర్ర త్రినాథ్, గిరిజన సంఘం మండలాధ్యక్షులు ఏం ఏం శ్రీను, భాస్కరరావు, బి.దీలిప్ కుమార్, మత్స్య రాజు తదితరులు పాల్గొన్నారు.

ద్రోణంరాజు సత్యనారాయణకు ఘన నివాళులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: స్వర్గీయ ద్రోణంరాజు సత్యన్నారాయణ 18వ వర్ధంతి సందర్భంగా సిరిపురం జంక్షన్ వద్ద గల ద్రోణంరాజు సత్యన్నారాయణ కాంస్య విగ్రహానికి ద్రోణంరాజు శ్రీవత్సవ్ పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ద్రోణంరాజు సత్యనారాయణ ఇల్లు ఒక రాజకీయ విశ్వవిద్యాలయం అని ఎందరో రాజకీయ



నాయకులను తయారు చేసిన ఘనత ద్రోణంరాజుకే దక్కుతుందని ఆయన చేసిన సేవలను స్మరించుకుంటు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం మాజీ రెక్టార్ ప్రసన్నకుమార్, పేడాద రమణి కుమారి, కార్పొరేటర్లు తోట పద్మావతి, బిపిన్ కుమార్ జైన్, మాజీ కార్పొరేటర్లు కొప్పుల వెంకటరావు, కొరిబిల్లి సురేష్, బోధలపాటి ఉమమహేశ్వరరావు, సీనియర్ నాయకులు చెన్నా దాస్, ధవళ లక్ష్మీనారాయణ, ముమ్మన అప్పారావు, లింగం శ్రీనివాస్, చరణ్ కుమార్, కొయ్య చిన్ని, అప్పడు, కొక్కిరి నూకరాజు, కొల్లి సింహాచలం, చోల్లంగి శేఖర్ పాల్గొన్నారు.

గణితం సబ్జెక్టును అర్థమయ్యే రీతిలో బోధించాలి

విశాలాంధ్ర - ఆనందపురం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆనందపురం పద్మనాభం మండలాలకు చెందిన గణిత ఉపాధ్యాయులు సబ్జెక్టు కాంప్లెక్స్‌ను ఆర్జేడి జ్యోతి కుమారి, జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ సందర్శించి పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యపై ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తూ వారి పట్ల ప్రేమాభిమానాలు చూపిస్తూ వారి పురోభివృద్ధికి తోడ్పడాలన్నారు. గణితం వారికి అర్థమయ్యే విధంగా బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారులు పద్మావతి, గంగరాజు, రిసోర్స్ పర్సన్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సందడిగా చతురానంద్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - పీఎం పాలెం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంఘం అసోసియేట్ అధ్యక్షుడు, పీఎం పాలెం శిష్టకరణాల సేవా సంఘం అధ్యక్షుడు, డొంకాడ అనిల్ కుమార్, వసంత దంపతుల కుమారుడు సాయి చతురానంద్ పుట్టినరోజు బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషుల మధ్య గురువారం సందడిగా నిర్వహించారు. 6వ వార్డు పరిధి పీఎం పాలెం లో గల శిష్టకరణాల కార్యాలయంలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథిగా ఏపీ శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ అనూషా పట్నాయక్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనిల్, వసంత దంపతులు వారి పిల్లలకు చిన్నతనంలోనే మంచి క్రమశిక్షణ, విద్యాబుద్ధులతో పాటు భగవద్గీత శ్లోకాలు నేర్పుతున్నారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర శిష్టకరణ సంఘం ప్రధాన కార్యదర్శి ఆరికతోట చంద్రమౌళి, రాష్ట్ర శిష్ట కరణ సంఘ నాయకులు శివ మాస్టారు, ఎన్ఎం రావు, జయతి గోపి పట్నాయక్, డబ్బీరు ప్రశాంతి పట్నాయక్, దధిరావు సుభాషిని, మండవకురిటి లక్ష్మి, మధురవాడ జోన్ ఉపాధ్యక్షులు బగ్గాం అప్పలనారాయణ తదితరులు పాల్గొన్నారు.

50 కిలోల గంజాయితో ముగ్గురు అరెస్టు

విశాలాంధ్ర - గొలుగొండ: గొలుగొండ మండలం కృష్ణ దేవి పేట చెరుకు కాటా వద్ద ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 50 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు కృష్ణ దేవి పేట ఎస్ఐ ఎం.ఉపేంద్ర తెలిపారు. ఈ గంజాయి కేసులో ప్రధాన నిందితుడు పదవిలో ఉన్నారని ఎస్ఐ తెలిపారు. గొలుగొండ మండలం పాత కృష్ణా దేవి పేటకు చెందిన కొయ్య సతీష్, గజ్జి సాయి, వంకల ప్రసాదులపై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి చరవాణి ఒకటి ఆటోను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

గ్లూకోవిటా బోల్ట్స్ 'మోటు పత్లు' కలెక్షన్ ప్యాక్

విశాలాంధ్ర -విశాఖ సిటీ: ఎనర్జీ సప్లిమెంట్ విభాగంలో తిరుగులేని నాయకునిగా ఉన్న గ్లూకోవిటా బోల్ట్స్, భారతదేశంలో అత్యంత ఇష్టపడే పిల్లల వినోద ఫ్రాంచైజీ ఫ్లాగ్‌షిప్ షో "మోటు పత్లు" నికెలోడియన్‌తో తన అద్భుతమైన భాగస్వామ్యాన్ని టీవీసీ ద్వారా ప్రకటించింది. భారతీయ మీడియా సంస్థలలో అతి పెద్ద వ్యాపార విభాగమైన వయాకామ్ 18 కన్స్యూమర్ ప్రోడక్ట్స్‌తో ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా మా వినియోగదారులను అర్థం చేసుకుంటూ, వారిని ఆకట్టుకునే బ్రాండ్‌గా నిలుస్తుంది. "మోటు పత్లు మాగ్నెట్" ఆఫర్ భారతదేశంలో నంబర్ 1 టూన్స్ మోటు పత్లు ప్రపంచాన్ని శక్తివంతతను, మనోజ్ఞతను ఒక్కచోటుకు తీసుకువస్తుంది.ఈ భాగస్వామ్యం గురించి విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ విభాగం-మార్కెటింగ్ ఉపాధ్యక్షులు ఎస్.ప్రసన్న రాయ్ తెలిపారు.

మధ్యాహ్న భోజన పథకం బియ్యం పంపిణీ చేయాలి

విశాలాంధ్ర - గంగవరం: మండలంలోని మండల పరిషత్, ప్రాథమికోన్నత పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్నం భోజన పథకానికి సంబంధించి బియ్యం గత రెండు నెలలుగా పంపిణీ కావడం లేదని మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ కష్టతరంగా ఉందని మండలంలోని ఉపాధ్యాయులు యుటిఎఫ్ నాయకులు స్థానిక తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. గత రెండు నెలలుగా బియ్యం పంపిణీ చేయకపోయినాప్పటికీ మానవతా దృక్పథంతో సామాజిక స్పృహతో విద్యార్థుల సమస్యను దృష్టిలో ఉంచుకొని ప్రైవేట్ షాపులలో బియ్యాన్ని కొనుగోలు చేసి మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహిస్తున్నామని కొన్ని పాఠశాలలలో పరిధిలో సేల్స్ మెన్లు బియ్యం పంపిణీకి సంబంధించి అథెంటికేషన్ వేయించుకున్నప్పటికీ బియ్యం మాత్రం సరఫరా కావడం లేదని ఉపాధ్యాయులు తెలిపారు. సందర్భంగానే ఈనెల 29వ తేదీ నుండి మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను నిలిపివేస్తున్నామని ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారికి నివేదించారు.

132 కిలోల గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఏజన్సీ నుండి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న 132 కిలోల గంజాయిని పట్టుకున్నట్లు ఎస్సై జోగారావు తెలిపారు. వాహనాల తనిఖీ చేస్తుండగా జాతీయ రహదారి తాండవ జంక్షన్ వద్ద బొలేరోలో తరలిస్తున్న గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. చింతపల్లి మండలం, బెన్నవరం గ్రామానికి చెందిన బళ్ళారి దావీదు బాబు, వర్ధన దిలీప్ కుమార్‌లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జోగారావు తెలిపారు.

రూ.5614.22 కోట్లుతో మహా బడ్జెట్..

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 2024 - 25 వార్షిక సంవత్సరం గాను బడ్జెట్‌ను స్థాయి సంఘం సభ్యులు సుదీర్ఘంగా చర్చించి ఆమోదించారని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. గురువారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జీవీఎంసీ 2024 - 25 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌పై స్థాయి సంఘ సభ్యులు, జీవీఎంసీ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి గాను సవరించిన అంచనా బడ్జెట్ ను అధికారులు స్థాయి సంఘంలో ప్రవేశపెట్టడమైనదని తెలిపారు. ఇందులో స్థాయి సంఘ సభ్యులు సవరించిన బడ్జెట్ను సుదీర్ఘంగా చర్చించి ఆమోదించడమైనదని మేయర్ తెలిపారు. అలాగే 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనా సంగ్రహంగా ప్రారంభ నిల్వ రూ. 664.33 కోట్లు, అన్ని పద్దుల క్రింద జమలు రూ . 4949.89 కోట్లు, ప్రారంభ నిల్వతో కలిపి మొత్తం జమలు రూ. 5614.22 కోట్లు, అన్ని పద్దుల కింద ఖర్చులు రూ. 5457.23 కోట్లు, అలాగే ముగింపు నిల్వ రూ .156.99 కోట్లని మేయర్ తెలిపారు. ఈ స్థాయి సంఘ సమావేశంలో స్థాయి సంఘం సభ్యులతో పాటు జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, పట్టణ ప్రణాళిక అధికారి సురేష్ కుమార్, ఎగ్జామినేర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవారావు, డి సి (రెవిన్యూ) ఫణి రామ్, డిటిహెచ్ దామోదరావు, ప్రాజెక్ట్ డైరెక్టర్ (యు సి డి) పాపునాయుడు, ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ నరేష్ కుమార్, కార్యదర్శి నల్లనయ్య, జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్లు, అకౌంట్స్ విభాగపు అధికారులు, ఇతర జీవీఎంసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - పెందుర్తి: అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ నాయకులు పెందుర్తిలో ఘనంగా జరుపుకున్నారు. చినముషిడివాడ కూడలిలలో కాంగ్రెస్ జెండాను ఆ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జ్ ఆదారి రమేష్ నాయుడు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి షేక్ షఫీ ఉల్లా తదితరులు ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. కేక్ కత్తిరించి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేంగా ఆవిర్భవించిన కాంగ్రెస్ పార్టీ తెల్లదొరలను దేశం నుండి తరిమికొట్టడంలో కీలక పాత్ర పోషించిందని వెల్లడించారు. ఆ తర్వాత దేశానికి ఎనలేని సేవలందిస్తూ బడుగు, బలహీన వర్గాల ప్రగతికి పాటుపడుతోందని పేర్కొన్నారు. ప్రజలకు సేవలందించడంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా మరో పార్టీ లేదని, రాదని వారు స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ ముక్కా రాము నాయుడు, సీనియర్ నాయకులు విన్నకోట రాము, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మోజు లక్ష్మాజి, కిసాన్ సెల్ ప్రెసిడెంట్ గండి సన్నిబాబు, బైల పూడి రాము, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి: మండలంలో గురువారం స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడేటి శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను ఎగరువేసారు. ఈ కార్యక్రమంలో మేడేటి శంకర్ మాట్లాడుతూ 138 సంవత్సరాల క్రింత స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో ఆవిర్భవించి, ఆంగ్లేయులతో అలుపెరుగని పోరాటం చేసి, భారతీయుల స్వాతంత్ర్య కలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నక్కపల్లి మోటార్ యూనియన్ అధ్యక్షులు కర్రి నానాజీ, ఆ పార్టీ నాయకులు చింతకాయల సింహాద్రి, ప్రగడ చక్రి, నీలి అశోక్, బత్తుల రఘు, మొల్లేటి చిన్న, గంగిశెట్టి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: కాంగ్రెస్ పార్టీ అధికారంలో దేశం, రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందాయని పీసీసీ జనరల్ సెక్రటరీ జగతా శ్రీనివాస్ అన్నారు. పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పాయకరావుపేటలో పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఎగుర వేశారు. రాజ్యాంగాన్ని రక్షించండి - దేశాన్ని కాపాడండి అనే నినాదంతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

దివంగత మాజీ ప్రధానమంత్రులు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈసందర్భంగా జగతా శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధే తప్ప మరే అభివృద్ధి జరగలేదన్నారు. నాయకులు మారుతి నారాయణ చక్రవర్తి మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, మన్మోహన్‌సింగ్ ప్రధానమంత్రులుగా దేశాన్ని ఎంతగానో అభివృద్ధి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పోలవరపు అప్పలరాజు, నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు మోర్త సింహాచలం, కోటవురట్ల మండల అధ్యక్షుడు రాజు, గారా సూర్యారావు, మారుతి బుజ్జి, పి.వెంకట రమణ, జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: గంగవరం మండలం కొల్లేరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవాన్ని రంపచోడవరం నియోజకవర్గ ఇన్చార్జ్ గుంప కొండబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిందాబాద్, రాహుల్ గాంధీ జిందాబాద్ అని నినాదాలు చేశారు.

అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - చోడవరం: ఏపీ అంగనవాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలో 150 మంది టీచర్స్ హెల్పర్స్ 17 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోనందున గురువారం పోష్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. న్యాయమైన తమ డిమాండ్లను పోస్ట్ కార్డుపై సీ.ఎం. క్యాంప్ ఆఫీస్‌కి పోస్టల్‌లో పంపారు. తక్షణమే స్పందించి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కనీస వేతనం రూ. 26,000లు ఇవ్వాలని, తెలంగాణ కంటె అదనంగా వేతనం ఇవ్వాలని గతంలో పాదయాత్రలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్నపాలెం సెంటర్ లీడర్ సూర్యకాంతం, గవరవరం సెంటర్ లీడర్ కాంతం, చోడవరం సెంటర్ లీడర్ కొండమ్మ పాల్గొన్నారు.



నక్కపల్లి: మండలంలో అంగన్వాడీలు చేస్తున్న సమ్మె 17వ రోజుకు చేరుకుంది. ఈ మేరకు గురువారం అంగన్వాడీలు సమస్యలన్ని పోస్టు కార్డు మీద రాసి ముఖ్యమంత్రి పంపించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనాలు ఇవ్వాలని, గతంలో ఈ ప్రభుత్వం ఇచ్చాన హామీ ప్రకారం తెలంగాణా కంటే అదనంగా వేయ్యి రూపాయిలు వేతనం పెంచాలని, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అంగన్వాడీ ఉద్యోగులు అందరికి గ్రాట్యూటీ అమలు చేయాలని, మినీ సెంటర్లును మెయిన్ సెంటర్లుగా మార్చాలి పోస్టు కార్డులో తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం అమలులో విజయవంతంగా పని చేసే అంగ న్వాడీలకు కనీసం వేతనం అందించటం లేదని

అంగన్వాడీ కార్యకర్తలు గురువారం కలెక్టర్ సుమిత్ మార్, ఎమ్మెల్యే చెట్టి పాల్గుణలను అడ్డగించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ప్రారంభోత్సవానికి వెళ్తున్న వారిని అంగన్వాడీలు వారి సమస్యలకు పరిష్కారం తెలపాలని కోరుతూ అడ్డగించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ కేంద్రంలో గర్భిణీలకు, చిన్నారులకు బలమైన ఆహారం అందించ కుండా సమ్మెలో పాల్గొనటం బాధకరంగా ఉందని తెలిపారు.

అరకులోయ: తమ న్యాయపరమైన సమస్యలను నేరుగా ముఖ్యమంత్రికి తెలిసేలా పోస్ట్ కార్డు ద్వారా ఉత్తరాలు రాసి గురువారం నిరసనను అంగన్వాడీలు తెలియజేశారు. అరకులోయ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద 17వ రోజు అంగన్వాడీల ధర్నా కొనసాగింది. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ వెల్ఫేర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు డి.నాగమ్మ, యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్ష

కార్యదర్శులు కె.లక్ష్మి, పి.వెంకట లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికేతర అంశాలను పరిష్కరించి, అన్ని సమస్యలను పరిష్కరించామని గొప్పలు చెప్పుకోవటం సరికాదని పేర్కొన్నారు. కనీస వేతనం అమలు, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు గ్రాడ్యూటీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో యూనియన్ ప్రాజెక్ట్ నాయకురాలు నిర్మల, భారతి, పవిత్ర, సీతా, భవాని, అంగన్వాడి వర్కర్లు, గిరిజన సంఘం సిఐటియు, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

వీఆర్ఏల ధర్నా

విశాలాంధ్ర - ఎటపాక: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్ ఆర్డిఓ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించారు. వీఆర్ఏల సమస్యలపై ప్రభుత్వం మొండి వైఖరి చూపిస్తుందని దీనికి నిరసనగా సీఐటీయూ రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా చింతూరు ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఏపీవో సుజాతకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేగల వెంకటేశ్వరరావు, గోలి ప్రమీల, సారంగ ప్రసాదు, గంపల నరసింహారావు 4 మండలాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

కళ్యాణ మండపం ప్రారంభం

విశాలాంధ్ర - మాకవరపాలెం: నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. రాచపల్లి కామేశ్వరమ్మ ఆలయం వద్ద రుత్తల వరహాలు, లక్ష్మి దంపతులు సుమారు రూ.15 లక్షల సొంత నిధులతో కళ్యాణ మండపం నిర్మించారు. దీనిని గురువారం అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఆర్.వై.పాత్రుడు, అల్లు నాయుడు, శేషు కుమార్, నందకిషోర్, జయబాబు, చిరంజీవి, జెడ్ గంగవరం సర్పంచ్ దుంగల వెంకటరమణ, సిద్ధ బత్తుల శ్రీను, కోసూరు శ్రీను, జోగిపాత్రుడు, దుంగల నారాయణరావు, రొంగల రాజబాబు, గిరి పాల్గొన్నారు.

తూటిపాలలో పరీక్ష పేపై చర్చ

విశాలాంధ్ర - మాకవరపాలెం: తూటిపాల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పరీక్షా పేపై చర్చా కార్యక్రమంపై ప్రధానోపాధ్యాయులు కోసూరు రాము వివరించారు. మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా ఆరో తరగతి నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులందరికి రాబోయే పరీక్షలలో భయం పోగొట్టే ఉద్దేశంతో తీసుకొచ్చిన మంచి కార్యక్రమము ఈ పరీక్ష పే చర్చ కార్యక్రమం అన్నారు.

ఆడుదాం ఆంధ్ర ఏర్పాట్లు సంతృప్తికరం

విశాలాంధ్ర - కె.కోటపాడు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా అద్భుతంగా నిర్వహిస్తున్నారని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా బాక్సింగ్ కోచ్ షేక్ రహ్మాన్ అన్నారు. ఈ మండలం చౌడువాడ జడ్పీ హైస్కూల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. క్రికెట్ వాలీబాల్ ఆటలు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. ప్రాథమిక చికిత్స ఏర్పాట్లు, రన్నింగ్ కామెంటరీ, స్కోర్ బోర్డ్, త్రాగునీటి సదుపాయం, ప్రేక్షకులకు కుర్చీల ఏర్పాటు మొదలగు వసతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ సూర్యనారాయణ, ఎంపీడీవో ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్పారావు, పంచాయతీ కార్యదర్శి నక్క రామనాయుడు, ఎంఈఓ 2 డివిడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఐ ఓపెనర్స్ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: పట్టణంలోని ఐ ఓపెనర్స్ కార్యాలయం వద్ద సంస్థ డైరక్టర్ డాక్టర్ ఆర్‌కె కుమార్ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా క్రైస్తవులు ఏసుక్రీస్తు ప్రార్థనలు ఆలపించారు. యువతీ, యువకులు, సండే స్కూలు విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఏసుక్రీస్తు జననం విశిష్టత, ఆవస్యకత గురించి వివరించారు. ఈకార్యక్రమంలో అమెరికాకు చెందిన డాక్టర్ లూయిస్, రిటైర్డ్ డీజీఎం అజయ్‌పాల్, డాక్టర్ డానియేల్, నిర్మల, కె.జాన్‌డేవిడ్, సతీష్, శివ, అయ్యారావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో భారీ చేరికలు

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మండలంలో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడుకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఇందులో భాగంగా పి.పొన్నవోలు పంచాయతీలో 30 కుటుంబాలు వైసిపి నుండి టిడిపిలో చేరాయి. ఈ సందర్భంగా రామానాయుడు వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో యాదవ సంఘం మెంబర్ మాడిసి చిన్నప్పారావు, చందాక నూకాలు, సీర ఈశ్వర్రావు, రాజబాబు, సనాపతి కుమార్, ఈటి రాజు, గంటమల శ్రీను, పాము అప్పారావు, గంటమల అమ్మాజీ, గంటమల ఎర్రయ్య, ఈశ్వరమ్మ,దాదాపుగా 100 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఉండూరు దేముడు, బబ్బాది తాతారావు, పొన్నవోలు సత్తిబాబు, గండిపడల సంతోష్, పవన్, వొమ్మలి సర్పంచ్ ఎస్ఎస్.నాయుడు, గాడిరాయి సర్పంచ్ జగన్నాధం, కాసుబాబు, శ్రీరామ్మూర్తి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

తక్షణమే మెగా డీఎస్సీ ప్రకటించాలి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: రాష్ట్రంలో నిరుద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మెగా డీఎస్సీ నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) డిమాండ్ చేసింది. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వీఆర్వోకి వినతిపత్రం ఇచ్చి నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద నిరుద్యోగ యువకులతో నిరసన చేశారు. ఈ సందర్భంగా జిల్లా అద్యక్షులు చింతకాయల శివాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో 6లక్షల పైగా నిరుద్యోగులు బిఈడి, టిటిసి పూర్తి చేసి

కోచింగ్ సెంటర్లో సంవత్సరాలుగా కాలం వెలగక్కుతున్నారని ఎప్పుడు నోటిఫికేషన్ వస్తుందా అని ఎదురు చూస్తున్నారని వారికి రాష్ట్ర ప్రభుత్వం నిరాశే మిగిల్చిందన్నారు. రాష్ట్రంలో 25వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని వెంటనే భర్తీ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే డీఎస్సీ నోటిఫికేషన్‌పై ప్రకటన విడుదల చేయకపోతే నిరుద్యోగులతో కలిసి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అల్లు రాజు,జిల్లా నాయకులు కే. సోమునాయుడు,పి.మోహన్ ,కిషోర్, మరియు నిరుద్యోగులు పాల్గొన్నారు.

దక్షిణం సీటు వాసుపల్లిదే : సీతంరాజు సుధాకర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖ దక్షిణ నియోజకవర్గంలో వర్గ పోరు తారస్థాయికి చేరింది. ఇప్పటికే ఎమ్మెల్సీ వంశీకృష్ణ వైసీపీ కి రాజీనామా చేసి జనసేన లో చేరగా, మరి కొంతమంది అదే బాటలో ఉన్నారని ప్రచారం సాగుతుంది. దక్షిణ నియోజకవర్గం లో వాసుపల్లి టికెట్‌పై తాడేపల్లిలో ముఖ్య మంత్రి మార్పు సంగతి చెప్పినట్లు జరుగుతున్న ప్రచారంలో నేపథ్యంలో సిట్టింగ్ ఎమ్మెల్యే వాసుపల్లికి టికెట్ ఇస్తే ఓడిస్తామని ఇటీవల కొంత మంది వైసీపీ కార్పొరేటర్లు బహిరంగంగా ప్రకటించిన తరుణంలో ఎప్పటి నుంచో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే సీటు కోసం పోటీలో ఉన్న సీతంరాజు సుధాకర్ మళ్లీ రంగ ప్రవేశం చేసి అసమ్మతి కార్పొరేటర్ల సభలో పాల్గొన్నారు. విశాఖ దక్షిణ నియోజక వర్గ ప్రజలకు, వైస్సార్ సీపీ కార్యకర్తలకు అన్నివిధాలా అండగా ఉంటానని వైసీపీ నేత సీతంరాజు సుధాకర్ అన్నారు. దక్షిణ నియోజకవర్గం 35వ వార్డు పరిధిలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలతో గురువారం ఆత్మీయంగా సమా వేశమైన సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ గత కొంతకాలంగా దక్షిణ నియోజకవర్గంలో ఓ నేత వైఖరితో కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సంగతి తన దృష్టికి వచ్చిందన్నారు. స్వప్రయోజనాల కోసం ఎంతో కాలంగా పార్టీకి సేవలందిస్తున్న కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేయడంపై అధిష్టానం దృష్టికి తీసుకు వెళతానని తెలిపారు. 35 వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు, 29వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి నారాయణరావు, 31వ వార్డు కార్పొరేటర్ బీపిన్ కుమార్ జైన్ తదితర నాయకులతో కలిసి కార్యకర్తలతో, సచివాలయం కన్వీనర్లతో సమావేశమై కష్ట నష్టాల్లోతాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. త్వరలో నిర్వహించే ఎన్నికల్లో నియోజకవర్గం అభ్యర్థిగా పార్టీకి తానే నాయ కత్వం వహిస్తానని సుధాకర్ తెలిపారు. అనంతరం కార్య కర్తలకు సంక్రాంతి కానుక అందచేసి వారం దరిలో సంతోషం నింపారు. ఈ సందర్భంగా సీతారాజు సుధాకర్ ను గజమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. 33వ వార్డు వైసిపి నాయకుడు బొడ్డిటి ప్రసాద్, జెసిఎస్ క్లస్టర్ ఇంచార్జ్ కర్రీ నీలకంతం,నాయన మల్లి బాబు, భక్తి మంగరాజు, కందిపిల్లి వరలక్ష్మి, ఏల రమణమ్మ, గొలుసు నాగిరెడ్డి,35 వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, సచివాలయం కన్వీనర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని సీతంరాజు సుధాకర్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో హోరెత్తించారు.

అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో జాబ్ మేళా ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కాలేజీలో మెగా జాబ్ మేళా ప్రారంభమైంది. ఆంధ్ర ప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ సంస్థ సహకారముతో మొత్తం 35 కంపెనీలు (టెక్ మహేంద్ర, అరబిందో, డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్, మిరాకిల్ సాఫ్ట్వేర్, డబ్ల్యూ ఎన్ ఎస్, కోగెంట్, లక్ష్మి హుండై, సినర్జీస్ కాస్టింగ్స్ మరియు ఇతర కంపెనీ లు) ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని అవంతి విద్యా సంస్థల చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, టి.టి.డి. మాజీ చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి జ్యోతి ప్రజ్వలనచేసి జాబ్ మేళా ప్రారంభించారు. ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 2500 ఉద్యోగ అవకాశములు ఉన్నాయని వాటిని యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని హితువు పలికారు. అనంతరం వై.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రములో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా స్కిల్ డెవలప్మెంట్ సంస్థ సహకారముతో ఇటువంటి ఉద్యగ మేళాలను నిర్వహిస్తున్నారు. గౌరవ అతిధిగా ముప్పల శ్రీనివాసరావు, జోనల్ డెవలప్మెంట్ కమీషనర్, హాజరైన విద్యార్థిని, విద్యార్థులకు లిఖిత, మౌఖిక పరీక్షలు, బృందచర్చలు (గ్రూపు డిస్కషన్) ద్వారా పారదర్శకంగా ఎంపిక జరుగుతుంది. ఇటువంటి మరిన్నో అవకాశములను సద్విని యోగం చేసుకోవాలని అభిప్రాయపడ్డారు. కె.సాయి కృష్ణ చైతన్య, డిస్ట్రిక్ట్ ఆఫీసర్ మాట్లాడుతూ ఉద్యోగ అవకాశములు పొందిన యువతి, యువకలుకు జాబితాను శుక్రవారం మేళా ముగింపు రోజున ప్రకటిస్తాం అని చెప్పారు. ఈ మేళాకు హాజరైన కంపెనీల ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి టెక్నికల్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రాక్టికల్ నాలెడ్జ్ పై దృష్టి పెట్టాలని యువతి, యువకులును ఉద్దేశించి ఉపదేశించారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ డా.బి.మురళీకృష్ణ, డైరెక్టర్ డా. చంద్రశేఖర్, ప్లేసెమెంట్ అధికారులు శ్రీనివాసరావు, రూప్ సుందర్, అవంతి రీసెర్చ్ ప్రిన్సిపాల్ గోవింద రావు, డైరెక్టర్ రాఘవ రావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ రాజు, అవంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, అధ్యాపకులు, భోదన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

విజయవంతంగా భారత్ సంకల్ప యాత్ర

విశాలాంధ్ర - చింతూరు : వికీసిక్ భారత్ సంకల్పయాత్ర ఏడవ రోజు విజయవంతంగా గ్రామపంచాయతీ మరియు రామన్నపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో భారత్ సంకల్పయాత్ర నాలుగు మండలాల కన్వీనర్ సోడి రమేష్ నోముల సత్యనారాయణ ఆధ్వర్యంలో పెద్ద సీతనపల్లి గ్రామ సర్పంచ్ ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ఇంక్లూడింగ్ చేసినటు వంటి వైద్యరంగం డిపార్ట్మెంట్ వ్యవసాయ రంగం డిపార్ట్మెంట్ వెలుగు డిపార్ట్మెంట్ సెక్రెటరీ మరియు సచివాలయం సిబ్బందితో నరేంద్ర మోడీ గారు ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలను తెలియజేస్తూ పార్టీ మండల అధ్యక్షులు డివివి రమణ(చిట్టిబాబు) మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారు ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలు ద్వారా పెద్ద సీతనపల్లి గ్రామపంచాయతీకి వాష్ చేసిన ద్వారా 52 ఇల్లు నిర్మాణం జరిగింది కొల్లూరు గ్రామానికి 36 ఇల్లులు కొండపల్లి గ్రామానికి 13 బొడ్రాయి గూడెం గ్రామానిక 3 ఇల్లులు పెద్ద చితనపల్లి గ్రామపంచాయతీకి జల్జీవన్ మిషన్స్ ద్వారా 10 లక్షల రూపాయలు ద్వారా నీటి కొలయం ఏర్పాటు చేయించడం పిఎం కిసాన్ నిధి నుండి సుమారుగా 140 మంది లబ్ధిదారులు రైతులకు సంవత్సరానికి 6000 రూపాయలు చొప్పున పీఎం కిసాన్ నిధి నుండి అందించడం అదేవిధంగా రామన్నపాలెం గ్రామపంచాయతీ పరిధిలో పీఎం ఆవాస్ యోజన ద్వారా 35 కుటుంబాలకు అవడం జల్జీవన్ మిషన్స్ ద్వారా సుమారుగా 5 లక్షల రూపాయల ద్వారా ఇంటింటికి నీటి కొలయం ఏర్పాటు చేయించడం నరేంద్ర మోడీ గారు ఈ యొక్క అవకాశాన్ని మన యొక్క గ్రామపంచాయతీకి కల్పించడానికి ధన్యవాదాలు తెలియజేసుకున్నారు ఈ యొక్క కార్యక్రమానికి మండల ఏవో గారు శ్రీనివాస రావు గారు స్థానిక పిహెచ్ఈ సెంటర్ డాక్టర్ గారు గ్రామ సెక్రెటరీ సచివాలయం సిబ్బంది పాల్గొనడం జరిగింది.

కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర - చీడికాడ : మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి కేకు కట్ చేశారు. పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు స్ఫూర్తితో పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. ఈ కార్య క్రమంలో పడాల కొండలరావు తమరన చిన్నం నాయుడు వడ్డాది కోటేశ్వరరావు నక్క జోగా రావు కుంద్రపు గోవి యేసురాజు ఈశ్వరరావు బండారు ఏరుకు నాయుడు వేచలపు రవి బొడ్డు రామకృష్ణ పాల్గొన్నారు.

13 మందికి డయేరియా లక్షణాలు

విశాలాంధ్ర - చీడికాద : మండలంలోని ఖండివరం ఎల్బీపట్నం గ్రామాలలో డపేరియా వ్యాధితో గురువారం ఒకేరోజు 13 మంది మాడుగుల ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకుంటున్నారు రోగులు అందించిన వివరాలు ప్రకారం గత కొద్ది రోజులుగా వాంతులు విరోచనాలలు జ్వరాలతో బాధపడుతున్నామన్నారు గ్రామంలో తీవ్ర అనారోగ్యాలు ఏర్పడిన వైద్య సిబ్బంది పట్టీ పట్టణట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు అధికారులు తక్షణమే స్పందించి గ్రామాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఈ వ్యాధుల బారి నుండి కాపాడాలని కోరారు మాడుగుల వైద్యధికారి చంద్రశేఖర్ జనరల్ ఫిజీషియన్సంతోష్‌లను ఈవిషయమై అడుగుగా వీరికి వైద్య పరీక్షలు నిర్వహించి డయేరియగా గుర్తించి వైద్యం అందిస్తున్నామన్నారు. ఒకరి పరిస్థితి విషమించడంతో అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్‌కు తరలించామన్నారు. ఖండివరం పంచాయతీ సెక్రెటరీ వీర్రాజును వివరన కోరగా గ్రామంలో పరిసరాలను శుభ్రపరచి బ్లీచింగ్ జల్లించమన్నారు.

స్కూల్, కాలేజీ బస్‌ల అనుమతులపై రవాణాశాఖ దృష్టి సారించాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల రాక పోకలు నిర్వహించే అన్ని బస్ లు,ఆటోలు అనుమతులు, నిర్వహణపై పూర్తి దృష్టి నిలపాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు, సభ్యులు గొండు సీతారాం ఆదేశాలు జారీ చేశారు. గురువారం విశాఖ పర్యటనలో ఉన్న వీరు మాధవధార డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ జి.సి.రాజరత్నం నేతృత్వాన ఆయన కార్యాలయంలో రవాణా శాఖాధికారులు, విద్యా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల అధికారులతో "స్కూళ్లు, ఇంటర్మీడియట్ కాలేజీలు బస్‌లు, ఆటోలు నిర్వ హణలో భద్రత చర్యలు"పై సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సమీక్షలో పాల్గొన్న కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు సభ్యులు సీతారాం లు విశాఖ జిల్లాలో ఎన్ని ప్రైవేటు పాఠ శాలలు, కళాశాలల యాజ మాన్యాలు బస్‌లు, ఆటోలు వినియోగిస్తున్నారో అడిగి తెలుసు కున్నారు, వాటి సంఖ్య ఎంత, వాటి నిర్వహణ, భద్రత

చర్యలుపై ఎటువంటి చర్యలు చేపడుతున్నారు, సామర్థ్యానికి మించి విద్యార్థులను నడిపే బస్‌లపై, ఆటోలపై ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు, ఆయా స్కూళ్లు, కాలేజీల వివరాలు అడిగి తీసుకున్నారు, ఈ సమీక్షలో డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ జి.సి.రాజ రత్నం, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్య రాలు ఎం.రజని, ట్రాఫిక్ పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ మళ్ళ అప్పారావు, గోపాల పట్నం మండల విద్యా శాఖాధికారి డి.దివాకర్, జిల్లా బాలల సంరక్షణ విభాగం పి.ఓ.ఎన్. ఐ.సి.మమత, రవాణా శాఖాధి కారులు ఆర్.సి.హెచ్. శ్రీనివాస్, ఐ.మాధవి, ఎస్.శిరీష దేవి, ఎం.బుచ్చి రాజు, జి.సత్యం నాయుడు, ఏ.ఎస్.గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు మద్దతు తెలిపిన పంచకర్ల

విశాలాంధ్ర - పెందుర్తి : పెందుర్తి నియోజకవర్గంలో గత 17 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లకు జగనసేన పార్టీ ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పంచకర్ల రమేష్ బాబు మద్దతు తెలిపారు. మండల రెవెన్యూ ఆఫీస్ ముందు కొనసాగుతున్న అంగన్వాడీల నిరాహార దీక్ష శిబిరానికి వచ్చిన పంచకర్ల వారి న్యాయమైన కోర్కెలు తీర్చాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలంటే తల్లితో సమానమని, వారి న్యాయమైన కోర్కెలు నెరవేర్చే వరకు వారికి జనసేన పార్టీ అండగా ఉండి పోరాటాన్ని ఉధ్రుతం చేస్తుందని ప్రకటించారు. ఆయన వెంట జనసేన పార్టీ సీనియర్ నాయకులు, కార్యదర్శులు, జీవీఎంసీ వార్డు అధ్యక్షులు, జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులకు టీచర్ల వితరణ

విశాలాంధ్ర - దేవీపట్నం : మండల విద్యా శాఖలో కాంటాక్ట్ ఉద్యో గులుగా పని చేస్తున్న ఉద్యో గులకు గత నాలుగు నెల లుగా జీత భత్యాలు లేక పడు తున్న ఇబ్బందులను గుర్తించిన ఉపాధ్యాయులు ఎంఈఓలు మల్లేశ్వర రావు బాలు దొరల చొరవతో తమ వంతు చేయూతతో మానవత్వం చూపారు. గురువారం ఇందుకూరుపేట మానవ వనరుల కార్యాలయంలో జరిగిన ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమం సందర్భంగా వారికి విరాళాలతో బియ్యం ఇతర నిత్యావసరాలతో పాటు రూ.నాలుగు వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి కె.చినబాబు దొర జిల్లా కౌన్సెలర్ జి.శ్రీనివాస కుమార్ గౌరవ అధ్యక్షులు కె.తాతారావు కె.అరుణ్ కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర - చీడికాద : మండలం లోని జైతవరం గ్రామంలో సర్పంచ్ కె.సత్యవతి గురువారం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో 502 మంది లబ్ధిదారులకు ఈ పుస్తకాలు పంపిణీ చేశామన్నారు త్వరలో పొలాలలో హద్దులను గుర్తించి సెర్వేరాళ్లు వేయిస్త మన్నారు. ఈ పుస్తకాల్లో తప్పులు ఉంటే గ్రామ విఆర్ఓ సర్వేర్‌కు తెలియజేయాలన్నారు ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ ఈర్లీ చైతన్య వైకాపా మండల మహిళా అధ్యక్షురాలు కూరచా కుమారి విఆర్ఓ గౌరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డులు రాసి నిరసన తెలియజేసిన అంగన్వాడిలు

విశాలాంధ్ర - ఎటపాక : ఎటపాక మండలంలో అంగన్వాడీలు ముఖ్యమంత్రికి తమ సమస్యలు పరిష్కరించాలని పోస్ట్ కార్డులు రాసి నిరసన తెలియ జేశారు. రాష్ట్రవ్యాప్తంగా అంగ న్వాడీలు 17 రోజుల నుండి సమ్మె చేస్తున్నారు అయినా ప్రభుత్వం వీరి సమ స్యను పరిష్కరించడానికి ముందుకు రావడం లేదు దీనికి నిరసనగా పోస్ట్ కార్డు ద్వారా అంగన్వాడీల సమస్యలు ప్రభుత్వానికి తెలియాలని తాడే పల్లిలోని ముఖ్యమంత్రి నివాసానికి పోస్టులో తమ సమస్యలను తెలియ జేశారు. ఇప్పటికైనా ముఖ్య మంత్రి దిగివచ్చి తమ సమస్యలు పరిష్కారం చేయాలని వారు కోరు కుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఎటపాక ప్రాజెక్టు అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

పారంపర్య వైద్యుల సంఘం, జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విలేకరులకు సన్మానం

విశాలాంధ్ర - చింతూరు : చింతూరు మండలంలోని నిమ్మలగూడెం గ్రామంలో ఉన్న పారం పర్య వైద్యుల సంఘం, జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో గురువారం చింతూ రులోని ప్రింట్ మీడియా, ఎలక్ట్రా నిక్ మీడియా విలేకరులకు ఘనంగా సన్మానించారు. ఈ క్రమంలో విశాలాంధ్ర దినపత్రిక సీనియర్ డెస్క్ జర్నలిస్టు మునగంటి భాస్కరా చారిని శాలువా కప్పి సన్మానించారు. వారంపర్య వైద్యుల సంఘం సమావేశాల జ్ఞాపికను, ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జమల్ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ వైద్యులు జమాల్ ఖాన్, సయ్యద్ సుభాని, షాజహాన్, వారంపల్లి వైద్యులు కరోనా ఆనందయ్య, జకోటియ అన్ని రాష్ట్రాల జిల్లాల పారం పర్య వైద్యులు పాల్గొన్నారు.

భూ యాజమాన్యపు హక్కు చట్టాన్ని ఉపసంహరించుకోవాలి : స్వామి

నిరసనగా న్యాయవాదుల దీక్షలు

విశాలాంధ్ర - గాజువాక : రాష్ట్ర ప్రభు త్వం తలపెట్టిన భూ యాజమాన్యపు హక్కు చట్టం ప్రజల మనోభావాలకు ,ఆస్తులకు తీవ్ర నష్టం చేకూరే విధంగా సదరు చట్టం ఉందని, ఈ చట్టం వల్ల రెవెన్యూ, న్యాయ వ్యవస్థ అధికారాలను వారికి మరిం త అప్పజెప్పి ప్రజల వ్యక్తి గత ఆస్తులపై వారికి అధికారాలు ఇవ్వడం సమంజసం కాదని, గాజువాక బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.వి.స్వామి అన్నారు. భూయా జమాన్యపు హక్కు చట్టాన్ని నిరసిస్తూ గాజువాక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం న్యాయ వాదులు గాజువాక కోర్టు కాంపెక్స్ ముందు నిరసన దీక్షలు చేపట్టారు. ఈ నిరసన దీక్షలను అసోసియేషన్ అధ్యక్షులు కె.వి.స్వామి ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు తీవ్ర నష్టం కలిగించే భూ యాజమాన్యపు హక్కు చట్టాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయ వాదులు చేస్తున్న ఈ ఉద్యమానికి ప్రజలంతా సహకరించాలని , సదరు చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. ఈ రోజు నిరసన దీక్షల్లో సీనియర్ న్యాయ వాదులు ఎం. నరేంద్ర, ఆదిలక్ష్మి, సుబుద్ధి కూర్చున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి బీవీఎం కృష్ణ, సీనియర్ న్యాయ వాదులు, మహిళా న్యాయ వాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సామాజిక సాధికార బస్సు యాత్రకు తరలిరండి : జక్కు నాయుడు

విశాలాంధ్ర - గొలుగొండ : పేద ప్రజల అభ్యుదయం కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజల అభివృద్ధి కోసం కృషి చేసే వ్యక్తి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని గొలుగొండ మండల వైస్సార్సీపీ అధికార ప్రతినిధి జక్కు అప్పలస్వామి నాయుడు అన్నారు. డిసెంబర్ 30న శనివారం నర్సీపట్నంలో జరగబోవు సామాజిక సాధికార బస్సు యాత్రకు అధిక సంఖ్యలో ప్రజలు మండలం నుండి పాల్గొని నర్సీపట్నంలో జరగబోవు బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.. ఈ సందర్భంగా జోగంపేటలో కార్యకర్తలు మరియు స్థానిక నాయకులతో కలిసి ఆయన నర్సీపట్నం జరగబోవు సామాజిక సాధికార బస్సు యాత్రకు వెళ్ళుటకుఏర్పాట్లు కోసం స్థానిక నాయకులతో కలిసి ఆయన చర్చించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని ప్రభుత్వ పథకాలతో పాటు పదవుల్లో కూడా అధిక ప్రాధాన్యతనిస్తూ వారికి పాలనలో భాగస్వామ్యం చేస్తూ పాలించే హక్కు కలగచేసారని, నర్సీపట్నం నియోజకవర్గం పేద ప్రజల ఆశాజ్యోతి, అందరివాడు అయిన శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర్ గణేష్ ఆధ్వర్యంలో జరగబోవు భారీ బహిరంగ సభకు రాష్ట్రంలో నుండి అధిక సంఖ్యలో మంత్రులు పాల్గొని ప్రసంగిస్తారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ కమిటీ అధ్యక్షుడు పంచడ నాగరాజు, చిటకెల వరహలబాబు, వేమల సత్యనారాయణ, గొలగాన అప్పారావు తదితరులు పాల్గున్నారు..

విఆర్ఏలకు పే స్కేల్ విధానం అమలు చేయాలని ఐటిడిఏ వద్ద ధర్నా

విశాలాంధ్ర - చింతూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వీఆర్ఏలకు ఎన్నికల హామీ పే స్కేల్ విధానం అమలు చేయాలని, పెండింగ్ డిఏ, విడుదల చేయాలని, వీఆర్ఏలకు వీఆర్వో ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చింతూరు ఐటిడిఏ వద్ద వీఆర్ఏలు సమస్యలు పరిష్కరించాలని ధర్నా చెప్పటం జరిగినది. శుక్రవారం నాడు పరిధిలో చింతూరు డివిజన్ పరిధిలోని వీఆర్ఏలు తమ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఎన్నికల హామీలను అమలు చేయాలని 2018 నుండి పెండింగ్లో ఉన్న డిఏ విడుదల చేయాలని అర్హత ఉన్న విఆర్ఏలకు ప్రభుత్వం ఉద్యోగ పదోన్నతి కల్పించాలని తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని చింతూరు ఐటిడిఏ వద్ద నాలుగు మండలాల వీఆర్ఏలు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టడం జరిగినది అనంతరం ఐటీడీఏ ఏపీవో సుజాత గారికి తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగినది ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని సమస్యలకు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది వీఆర్ఏలను ఉద్దేశించి గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ మాట్లాడుతూ వీఆర్ఏలు అనేక ఏళ్లగా వెట్టి సాకిరి చేస్తూ శ్రమ దోపిడీకి గురి అవుతున్నారని రెవెన్యూ కార్యాలయాల వద్ద వీఆర్ఏ ల పై పని భారం పెరిగిందని రాత్రి వాచ్మెన్ విధులు వీఆర్ఏ విధులు నిర్వహించాల్సిలు వస్తుందని ప్రభుత్వం వీఆర్ఏలకు కనీస వేతన విధానాన్ని అమలు చేయాలని 26000 ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలోజి రవి, ఎల్ వెంకటేశ్వర్లు, పి.సీతారాములు, ఎం.ప్రసాద్, పి బాయమ్మ, బి.రామచంద్రం, కే ప్రసాద్ పి.సీతారాములు తదితరులు పాల్గొన్నారు

దేశ భవిష్యత్తుకు యువత వెన్నెముక : జె.మాధవి

గంజాయిపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - అరకులోయ : దేశ భవిష్యత్తుకు యువత వెన్నెముక అని జిల్లా డిజేబుల్ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ జి మాధవి పేర్కొన్నారు. అల్లూరి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ వెల్ఫర్ ఆఫ్ డిఫరెంట్లీ ఏబుల్ ఆధ్వర్యంలోని అరకులోయ మండల కేంద్రంలోని గోష్టి సమావేశ మందిరంలో గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలనపై, నాటు సారవల్ల కలిగే అన ర్థాలపై గురువారము ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల, మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థినిలకు అవగా హన సదస్సు కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్లూరి జిల్లా డిజేబుల్ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ పాల్గొని ఆమె మాట్లాడుతూ బాధ్యతతో ప్రతి ఒక్క విద్యార్థి మెలగా లన్నారు. అనంతరం జిల్లా స్పెషల్ ఎన్ఫో ర్స్మెంట్ బ్యూరో డిఎస్పి డివిజి రాజు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాము, స్థానిక మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ, ఎక్సైస్ సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ దాసు, నేషనల్ టొబాకో కంట్రోల్ ప్రోగ్రాం రిసోర్స్ పర్సన్ శాంతి, బ్రహ్మకుమారి మాట్లాడుతూ గిరిజనులు గంజాయి సాగు చేసి లేక గంజాయి వ్యాపరస్తులు ఇచ్చే డబ్బులకు ఆశపడిపోయి రవాణా చేయవద్దన్నారు. ఈ అవగాహన కార్యక్రమానికి మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు వ్యాఖ్యతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి నాగబాబు, వై విజయలక్ష్మి,డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ పుష్పరాజు, డిజేబుల్ వెల్ఫర్ సూపర్డెంట్ పద్మావతి, జిల్లా ట్రైబల్ డిజేబుల్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ ధర్మయ్య, వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, డిగ్రీ కళాశాల సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

అంగన్వాడిలను విస్మరించడం వైకాపా ప్రభుత్వానికి తగదు

పాడేరు నియోజకవర్గ తెదేపా ఇంఛార్జి ఈశ్వరి

విశాలాంధ్ర - చింతపల్లి : అంగన్వాడీలను విస్మరించడం వైకాపా ప్రభుత్వానికి తగదని, వారి న్యాయ మైన డిమాండ్లను పరిష్కరించడంలో ఈ ప్రభుత్వం విఫలమైందని తెదేపా పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి అన్నారు. గురువారం చింతపల్లి వచ్చిన ఆమె గడచిన 17 రోజులుగా అంగ న్వాడీ చేస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతుగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో అరకు పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి, అరకు పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, పార్టీ శ్రేణులతో కలసి అంగన్వాడీలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీలనుద్దేశించి ఆమె మాట్లాడుతూ ఆనాడు ప్రతిపక్ష హోదాలో జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర కాలంలో అంగన్వాడి లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని, శిశు సంక్షేమ శాఖను మరింత మెరుగుపరచి చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టి నేడు అంగన్వాడిలకు మొఖం చాటేశారని ఎద్దేవా చేశారు. రాబోవు ఎన్నికలలో ఈ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో ఉద్యమిస్తున్న అంగన్వాడిలు పాల్గొన్నారు.